ABN ఆంధ్రజ్యోతి

# బీమాతో కుటుంబాలకు ధీమా



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్

## *రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్*

బొమ్మలరామారం, జూలై 30 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేసే బీమా పథకాలు సద్వినియోగం చేసుకొని ధీమాగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతీ కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతిఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం జన సురక్ష భద్రతా ఇన్సూరెన్స్ పథకాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ఎం.సుప్రభాత్, ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం కె.కృష్ణ శర్మ, ఎస్‌బీఐ ఏజీఎం సతీష్, టీజీబీ ఆర్ఎం ఆశలత, ఎల్‌డీఎం శివరామకృష్ణ, ఎస్ఎస్‌టీ, సీఎఫ్ఎల్ పీడీ వి.ఆంజనేయులు, అదనపు డీఆర్‌డీవో జంగారెడ్డి, డీపీఎం ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మన్ బాల నర్సింహ, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, అశోక్, శ్రీనివాస్‌రావు, స్వప్న, అంజన్‌కుమార్, శిల్ప, విశ్వనాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.